

సోమవారం రోజు సచివాలయంలో హోం మంత్రి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మినిస్టర్ వంగలపూడి అనితని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అన్నమయ్య జిల్లా కేంద్రంగా డీఎస్పీ కార్యాలయం, రాయచోటికి నూతన రూరల్ పోలీస్ స్టేషన్, ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ సిబ్బందికి పోలీస్ కోటర్స్ ఏర్పాటు చేసి వారికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని హోమ్ మంత్రిని కోరారు. ఈ సందర్భంగా హోంమంత్రి డి.ఎస్.పి కార్యాలయం, పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



మంగళవారం 19 నవంబర్ 2024


## శివనామస్మరణతో హోరెత్తిన శివాలయాలు

**చిట్వేలి, నవంబర్ 18, ప్రభాతవార్త:**



మూడవ కార్తీక సోమవారం సంతరించుకొని మండల పరిధిలోని శివాలయాలు భక్తుల శివనామ స్మరణతో హోరెత్తాయి. వేకువజాము నుంచే భక్తులు దైవ దర్శనానికి బారులు తీరారు. స్థానిక శ్రీభువనేశ్వరీశ్యామలాంబ సమేత శ్రీసోమేశ్వర స్వామి శివాలయంలో అమ్మవారిని తమలపాకులతో శోభాయమానంగా అర్చకులు అలంకరించారు. సోమేశ్వరునికి ప్రత్యేక పూజలు చేపట్టారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కర్మబేశ్వరుని రూపంలో పరమశివుడు దర్శనం ఇచ్చే గుండాలకోన వివిధ వాహనాలలో భారీ ఎత్తున భక్తులు తరలి వెళ్లారు. నగిరి పాడు శ్రీ రంగనాయకుల స్వామికి, నక్కలపల్లి శ్రీ భవాని శంకరేశ్వరునికి ప్రత్యేక అలంకారాలను చేపట్టారు. పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు.

### త్వరలో ఏపీఎస్ఆర్టీసీలో డ్రైవర్, కండక్టర్ పోస్టులకు

## సీఎం గ్రీన్ సిగ్నల్ : మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**రాయచోటి, నవంబరు 18, ప్రభాతవార్త:**



రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ)లో ఖాళీగా ఉన్న డ్రైవర్ కండక్టర్ పోస్టులను త్వరలో భర్తీ చేయాలని రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అసెంబ్లీలో సీఎం దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందిస్తూ త్వరలో ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు మండిపల్లి వర్గీయులు తెలిపారు. అలాగే ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో బస్టాండులకు నిధులు ఇవ్వకపోవడంతో నిర్వహణ కష్టతరం అయింది. రాబోయే రోజుల్లో బస్టాండులు ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నాము. ఏది ఏమైనా ఏపీఎస్ఆర్టీసీని రూపురేఖలు మార్చేస్తామని ప్రతి మారుమూల ప్రాంతానికి ఆర్టీసీ బస్సు వెళ్లేలా తగు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపినట్టుగా వారి అనుచరులు తెలిపారు.

## భూ సమస్యలపై ఫిర్యాదులు వెల్లువ

**మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త:**



సబ్‌కలెక్టర్‌కు సమస్యలు విన్నవిస్తున్న దృశ్యం

భూ సమస్యలపై రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలు వెల్లువెల్లా విన్నవించారు. సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ప్రజలు వివిధ భూ సమస్యలపై సుమారు 76 సమస్యలను అర్జీల రూపంలో సమస్యలను సబ్‌కలెక్టర్‌కు విన్నవించారు. వీటిలో ప్రధానంగా పట్టాదారు పాసుపుస్తకాలు, వన్‌బీ, అడంగల్, భూ సర్వేకు సంబంధించి ప్రజలు విన్నవించడం జరిగింది. అనంతరం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ మాట్లాడుతూ ప్రజలు సమస్యలు విన్నవించేటప్పుడు ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించాలన్నారు. ప్రజలు విన్నవించిన సమస్యలను గడువులోపు విచారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భూ సమస్యలపై క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బందితో విచారణ జరిపి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భూ రీసర్వేకు సంబంధించి ఇప్పటికే గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు తీసుకోవడం జరిగిందన్నారు. పటాదారు పాసుపుస్తకాలు, వన్‌బీ, అడంగల్ విషయంలో ప్రజలు విన్నవించిన వాటిని పరిశీలిస్తామన్నారు. ప్రతి సోమవారం జరిగే పిఆర్‌జిఎస్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## భక్త కనకదాస చూపిన బాటలో నడుద్దాం

**రాయచోటి, నవంబరు 18, ప్రభాతవార్త:**



భక్త కనకదాస చూపిన బాటలో నడుద్దామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం భక్త కనకదాస జయంతి సందర్భంగా రాయచోటి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్త కనకదాస, సామాన్యులకు అర్థమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు, కీర్తనలు రాసి కృష్ణుడు భక్తుడయ్యారన్నారు. ఆయన తన రచనల ద్వారా సమ సమాజ నిర్మాణానికి దోహదం చేశారన్నారు. ఆయన చూపిన బాటలో మనమందరం నడవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి సందప్ప, కురుబ సంఘ నాయకులు బండి రెడ్డప్ప, శివ, న్యాయవాది ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**రాయచోటి, నవంబరు 18, ప్రభాతవార్త:**



అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు డీఆర్వో మధుసూదన్‌రావు, ఎస్డీసీ రామసుబ్బయ్య, ఆర్డీవో శ్రీనివాస్‌లు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో నాణ్యతే ప్రామాణికంగా పరిష్కరించాలని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను ఆయా మండల తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు ప్రాధాన్యతగా పరిష్కరించాలన్నారు. సీఎం కార్యాలయం నుంచి అందిన దరఖాస్తులలో మూడు రోజుల్లోపు పరిష్కరించాల్సిన దరఖాస్తులు ఉన్నాయని ఇందుకు గల కారణాలను ఆయా మండల తహసీల్దార్లను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

### శివన్నామస్మరణతో మారు మోగిన నాగనాదేశ్వర కోన

**ఖాజీపేట, నవంబర్ 18, ప్రభాతవార్త:**



ఖాజీపేటకి అయిదు కిలోమీటర్ల దూరాన నాగనాదేశ్వరున్ని దర్శించుకోవటానికి వచ్చిన భక్తులతో నాగనాదేశ్వర కోన కిటకిటలాడింది. భక్తుల శివన్నామస్మరణతో కొండ ప్రాంతాలు మారుమోగాయి. శివునికి ప్రీతికరమైన మాసం కార్తీక మాసం అందునా ప్రత్యేకించి మూడవ సోమవారం కావడంతో భక్తులు ప్రత్యేకించి మహిళలు మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు. కార్తీక మూడవ సోమవారంని పురస్కరించుకొని నాగనాదేశ్వర కోన వద్ద నిర్వాహకులు వృషభరాజములకి బండలాగుడు పోటీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి డీ.ఎల్ రవీంద్రా రెడ్డి హాజరై కొండపైన వెలసిన నాగ నాదేశ్వరున్ని దర్శించుకొని తర్వాత దిగువన బండలాగుడు పోటీలని ప్రారం భించారు. పోటీలో గెలుపొందిన వృషభ రాజములకి మొదటి బహుమతి 50,000, రెండవ బహుమతి 40,000, మూడవ బహుమతి 30,000, నాలుగవ బహుమతి 20,000, ఐదవ బహుమతి 10,000లుగా నిర్వాహ కులు ప్రకటించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ట్లు దేవదాయ శాఖ వారు తెలిపారు. ఆంజనేయ కొట్టాలు గ్రామస్థులు మరి యు పలువురు దాతలు కొండవద్ద కాశీరెడ్డి నాయన గుడి వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.



# పోలీసుశాఖలో ప్రారంభమైన ప్రక్షాళన

- వైకాపా అస్మదీయులపై వేటుకు ప్రణాళికలు
- రెండు, మూడు రోజుల్లో ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం
- పోలీసుల్లో మొదలైన టెన్షన్.. టెన్షన్..

**పులివెందుల, నవంబరు 18, ప్రభాతవార్త ః**

రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కడప జిల్లాలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రతిపక్ష పార్టీకి చేరుతున్నాయన్న సందేహంతో పోలీసుశాఖలో ప్రక్షాళన ప్రారంభమైనట్లు సమాచారం. ముఖ్యంగా వైఎస్ఆర్ కడప జిల్లాలో పోలీసుశాఖలో తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రతిపక్ష పార్టీ వైకాపాకు చేరుతున్నాయన్న సందేహం కూటమి ప్రభుత్వ అధిష్టానికి కలిగిందని తెలియవచ్చింది. వైఎస్ఆర్ కడప జిల్లాలోని పోలీసుస్టేషన్లలో వైకాపా అస్మదీయులు ఉన్నారని, వారి ద్వారానే ప్రభుత్వం తీసుకునే ప్రతి సమాచారం అందుతోందని, దీనివలన వైకాపా వారు జాగ్రత్తలు పడుతున్నారని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు నిదర్శనం ఈ మధ్య జరిగిన వర్రా, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి విషయాల్లో జరిగినట్లు, అందువల్లనే రాఘవరెడ్డి పోలీసులకు దొరకకుండా అజ్ఞాతంలోకి వెళ్లాడని, అంతేకాకుండా ఇప్పటికీ జల్లెడపట్టి వెతుకుతున్నా దొరకకుండా అజ్ఞాతంలో ఉన్నాడని, అధికారులు గుర్తించినట్లు తెలిసింది. అందువల్లనే సీఎం చంద్రబాబునాయుడు, హోంమంత్రి అనితలు రాష్ట్ర డీజీపీని పిలిపించుకుని వెంటనే వైఎస్ఆర్ కడప జిల్లాలో అస్మదీయులను గుర్తించి వారిపై వేటు వేసి పూర్తిగా పోలీసుశాఖను ప్రక్షాళన చేయాలని ఆదేశించారని తెలిసింది. ఆ మేరకు పోలీసుశాఖ ఉన్నతాధికారులు అస్మదీయులను గుర్తించే పనిలో ఉన్నారు. రెండు, మూడు రోజుల్లో అస్మదీయులపై వేటు వేసే ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో జిల్లా వ్యాప్తంగా పోలసుశాఖలో టెన్షన్ టెన్షన్ మొదలైంది. ఎవరిపై వేటు పడుతుందో, ఎక్కడికి వెళ్లాల్సి వస్తుందోనన్న భయం మొదలైంది. ఏదిఏమైనప్పటికీ వారం రోజుల్లోగా ప్రక్షాళన పూర్తి అయ్యేటట్లు సమాచారం.

# వివేకా పీఏ కృష్ణారెడ్డిని విచారించిన డీఎస్పీ

- గతంలో సునీత, తదితరులపై ప్రైవేటు కేసు వేసిన కృష్ణారెడ్డి
- కోర్టు ఆదేశాల మేరకే విచారణ చేపట్టిన డీఎస్పీ
- కూటమి ప్రభుత్వంలో తొలిసారి తెరపైకి వివేకా కేసు

**పులివెందుల, నవంబరు 18, ప్రభాతవార్త ః**



మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న పీఏ కృష్ణారెడ్డి.. వివేకా కుమార్తె, సునీత అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ అధికారి రాంసింగ్‌లపైన వేసిన ప్రైవేటు కేసుకు సంబంధించి సోమవారం పులివెందుల డీఎస్పీ మురళినాయక్, అర్బన్ సీఐ జీవన్ గంగనాథ్‌బాబులు విచారించారు. వివేకా పీఏ కృష్ణారెడ్డి గతంలో వివేకా హత్యకేసులో వారి కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని, కానీ వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డిలు సీబీఐ అధికారి రాంసింగ్ సహకారంతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలు చేసినట్లు చెప్పమని నన్ను హరాజ్ చేశారని, కానీ వివేకా హత్యలో వారి కుటుంబ సభ్యుల పాత్ర ఉన్నట్లు అనుమానం ఉందని, వారిపైన చర్యలు తీసుకోవాలని కోర్టులో ప్రైవేటు కేసు వేయగా అప్పటి సీఐ రాజు 642/2023 కేసు కట్టి విచారణ చేపట్టి ఛార్జ్‌షీట్ వేశారు. ఆ కేసుకు సంబంధించి కోర్టు మరికొన్ని ప్రశ్నలు వేసి విచారించాలని డీఎస్పీకి ఉత్తర్వులు జారీ చేయడంతో కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి అతని లాయర్ల సమక్షంలో రెండు గంటల పాటు విచారించి కృష్ణారెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. కృష్ణారెడ్డిని విచారించిన అనంతరం మీడియా సమావేశంలో డీఎస్పీ మురళినాయక్ మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్యకేసు గతంలో పులివెందుల డీఎస్పీలు వాసుదేవన్, నాగరాజులు విచారించి అనంతరం సీబీఐకి అప్పగించారని, ఈ కేసుకు సంబంధించి వెంకట కృష్ణారెడ్డి.. వివేకా కుమార్తె, ఇతరులపై అనుమానాలు ఉన్నాయని ప్రైవేటు కేసును నమోదు చేశారని, దీనిని గత పులివెందుల సీఐ రాజు విచారణ చేసి కోర్టుకు సమర్పించారన్నారు. అయితే కోర్టు మరికొన్ని ప్రశ్నలతో సమగ్ర విచారణ చేయాలని ఆదేశించడంతో కోర్టు వేసిన ప్రశ్నలకు సంబంధించిన సమాచారాన్ని కృష్ణారెడ్డి నుంచి సేకరించామని, ఈ విచారణకు కృష్ణారెడ్డి పూర్తిగా సహకరించి సమాచారాన్ని అందించారని ఆయన తెలిపారు.

**- విచారణకు పూర్తి సహకారం అందించా : కృష్ణారెడ్డి**

విచారణ అనంతరం మీడియా సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో వివేకా కుమార్తె అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ అధికారి రామ్‌సింగ్‌పై వేసిన ప్రైవేటు కేసులో విచారించాలని డీఎస్పీ తెలిపారని, నేను విచారణకు అభ్యంతరం లేదని తెలిపానని అన్నారు. ఆ మేరకు సోమవారం ఉదయం 7.00 గంటలకు మా ఇంటికి వచ్చి ప్రశ్నలు అడిగారు.. వాటికి సమాధానం ఇచ్చాననని, దానిని నమోదు చేసుకుని వెళ్లారన్నారు.

**- కూటమి ప్రభుత్వంలో తొలిసారి తెరపైకి వివేకా కేసు :**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత తొలిసారి వివేకా హత్యకేసుకు సంబంధించి విచారణ తెరపైకి రావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సోమవారం డీఎస్పీ మురళినాయక్ కృష్ణారెడ్డి వేసిన ప్రైవేటు కేసుకు సంబంధించి విచారణ చేయడంతో మళ్లీ వివేకా కేసు విచారణ పున: ప్రారంభం అయినట్లు అయింది. త్వరలో సీబీఐ మళ్లీ దూకుడు పెంచి విచారణ చేపట్టి ప్రముఖులను అరెస్టు చేసే అవకాశం ఉంది.

## వైభవంగా శ్రీవారి ఆలయంలో లక్షదీపోత్సవం

: నమోవేంకటేశ్వర నామస్మరణతో మార్మోగిన శ్రీవారి ఆలయం





**బద్వేలు అర్బన్, నవంబర్ 18(ప్రభాతవార్త):**

కార్తీకమాసం పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి వివిధ రకాల పూజలను ఆలయ పూజారి వీరేశాచార్యులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో లక్ష దీపోత్స వం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో మహిళలు తరలివచ్చి ఆలయ ప్రాంగణమంతా కార్తీక దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ అంకయ్య, మరియు కమిటి సభ్యులు బండారు సురేష్‌బాబు, సాయి, పత్తి హరీష్, అనిత్‌తో పాటు పలువురి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

**భక్తులకు అల్పాహారం ఏర్పాటు :** కార్తీకమాసం పురస్కరించుకుని శ్రీవారి ఆలయానికి విచ్చేసిన భక్తులకు సత్య ప్రసాద్ సూపర్‌స్పెషాలిటి దంతవైద్యశాల డాక్టర్ సత్యప్రసాద్, డాక్టర్ హరిత కుటుంబ సభ్యుల సహకారంతో భక్తులకు అల్పాహారం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వల్లంకొండు ధనలక్ష్మి, రుక్మిణి, కనమర్లపూటి సువర్ణ , పత్తి పుష్పలత, సౌజన్య, వసంత, మహిళామండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, పబ్బతి చక్రపాణి సతీమణి పబ్బతి శ్రీదేవి, వరలక్ష్మి, కళ్యాణిలతోపాటుమార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ముచ్చర్ల సుదాకర్, సుజాత, ప్రభాకర్, దర్శి చిన్న వెంకటసుబ్బయ్య, వర ప్రసాద్ పలువురు భక్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో కేదారేశ్వర వ్రత ఆచరణ

భక్తులతో పోటెత్తిన శివాలయం

**పీలేరు, నవంబరు 18 ప్రభాతవార్తః**

పట్టణంలోని బ్రాహ్మణవీధిలో వెలిసిన శ్రీకాశీ విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో భక్తులు కేదారేశ్వరస్వామి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా పీలేరు పట్టణంలోని శ్రీకాశీ విశాలాక్షీ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో మండలంలోని శివరామపురంలో భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో తలపుల పంచాయతీ బయ్యారెడ్డిపల్లెలోని శివాలయంలో మహిళలు వేకువజాము నుంచే ఆలయాలకు చేరుకుని నోములు నోచుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు విరూపాక్షం కుమారస్వామి శివపార్వతులకు ప్రత్యేక అభిషేకాలు అర్చనలు చేసి కేదారేశ్వరస్వామి వ్రత మహత్యాన్ని వివరిస్తూ ఆకథను భక్తులకు వినిపించారు. ఈవ్రతం ప్రాధాన్యతను వివరించారు. శివపార్వతులు దర్శన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపినీ చేశారు.



### ఏపీఎండీసీ సంస్థలో సిఫార్సులతో నియమితులైన

## ఉద్యోగుల తొలగింపునకు సన్నాహాలు

**ఓబులవారిపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త:**



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ సంస్థలో నాయకులు వైసీపీ మంత్రుల సిఫార్సులతో ఉద్యోగాల్లో చేరిన వారిని దాదాపు 280 మందిని తొలగించే యోజనలో రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు పూర్తి చేసిందని సమాచారం. ఏది ఏమైనా సోమవారం నాటికి 123 ఉద్యోగులను తొలగించేందుకు పేపర్ వర్క్ లిస్టు చేసినట్లు సమాచారం. గత ప్రభుత్వంలో 2019లో జీవో లేకుండా జీవోలు సృష్టించి పాలకులు ఇష్టారాజ్యంగా ఉద్యోగ అవకాశాలు కల్పించి స్తానికులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారనే నెపంతో నారా లోకేష్ మరియు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక నాయకులతో చర్చించి ప్రక్షాళన చేపట్టి అర్హత కలిగిన వారికి ఉపాధి అవకాశాలు కలల్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా స్థానికులను గుర్తించి అర్హత కలిగిన వ్యక్తులను ఆధారం లేక భర్తలు చనిపోయిన వారు కుటుంబ పెద్దలు లేని వారికి ఉద్యోగాలు తీసివేయకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. అదే విధంగా 2001 నఉంచి 2008 వందకు వరకు కొందరికి కారుణ్య నియామకాలు ద్వారా రెగ్యులర్ ఉద్యోగం అలాగే వన్‌ప్లస్ వన్ ఉద్యోగాలు ఇచ్చారని ఇది ప్రక్షాళన చేపట్టి అర్హత కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. కొందరికి ఉత్సాహం, మరికొందరికి నిరుత్సాహం తీసేసిన ఉద్యోగం కంటతడి పెట్టుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అధికారికంగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషయమై ఏపీఎండీసీ సీపీఓను వివరణ కోరగా స్థానిక నాయకులు కూటమి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎండీసీ ఎండీపై స్థాయి అధికారులు నిర్ణయాల మేరకు మేము పనిచేస్తున్నామని తెలిపారు.

## ఉన్న ఉద్యోగులను నిర్దాక్షిణ్యంగా తొలగించడం అన్యాయం

- వైసీపీ యువ నాయకులు గల్లా శ్రీనివాసులు

**ఓబులవారిపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త:**



గత వైసీపీ ప్రభుత్వంలో మంగంపేట ఏపీఎండీసీ సంస్థలో ఎంపీ, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పలువురు నిరుపేదలకు ఉద్యోగాలు ఏపీఎండీసీ సంస్థలో కల్పించడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆరు నెలలకే ఉద్యోగం తొలగించే యోచనలో ఉండడం ఉద్యోగాలు తొలగిస్తామని లిస్టు తయారు చేయడం అన్యాయమని రైల్వేకోడూరు వైసీపీ యువ నాయకులు గల్లా శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతను బట్టి వారికి ఉద్యోగాలు రావడం జరిగిందని కానీ వారిని తొలగిస్తే రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని పేర్కొన్నారు. అర్హత కలిగిన ఉద్యోగులను తొలగించకుండా ఆలోచించాలని ఆయన కోరారు.

## ముక్కంటేశ్వరుడికి మూడవ సోమవవారం పూజలు

**రాజంపేట, నవంబర్ 18, ప్రభాత వార్త :**





మూడవ కార్తీక సోమవారం పురసష్కరించుకొని రాజంపేట నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలలో ఉన్న శివాలయాల వద్ద ముక్కంటేశ్వరుడికి ప్రజలు, భక్తులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునుంచే భక్తులు, మహిళలు, నదీ స్నానాలను ఆచరించి శివాలయాల వద్ద దీపాలను వెలిగించి వారి మ్రెక్కులను తీర్చుకున్నారు. కొన్ని శివాలయ ప్రాంతాలైన జట్టివారిపల్లె, హత్యరాల, రాజంపేట, గుండ్లూరు, వంటి పలు శివాలయాల్లో 1000 నుంచి లక్ష దీపాల వరకు వెలిగించి ముక్కంటి ఈశ్వరుణ్ణి కోర్కెలు తీర్చమని కోరుకున్నారు. భక్తుల కోసం శివాలయాల్లోని శివలింగాలు కూడా అత్యంత అలంకార ప్రాయంగా అలంకరించబడ్డాయి. తెల్లవారుజామునుంచి రాత్రి వరకు శివాలయాల్లో జనాలు, భక్తులు కిటకిటలాడుతూ శివనామ స్మరణాలతో శివాలయ ప్రాంగణాలు మారు మ్రోగాయి. శివాలయాల్లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అన్నప్రసాదాలను వచ్చిన భక్తులకు వితరణ చేశారు.

## బోరు సమస్యను పరిష్కరించిన ఎంపీడీవో

**తంబళ్లపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల కేంద్రంలో గాండ్ల శంకర తన స్థలంలో తాగు నీటి కోసం బోరు వేయడానికి ప్రయత్నించాడు. అక్కడ బోరు వేయ రాదని స్థానికంగా గల కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇరువురు ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో బోరు ప్రాంతాన్ని పరిశీలించి ఇంటి అవసరాలకు బోరు వేసుకోవచ్చని అనుమతించిబోరు వేయకుండా అడ్డుకోవడానికి ఎవరికి అర్హత లేదని చట్టంలో ఎక్కడా లేదని తేల్చి చెప్పారు. తాగునీటి అవసరాలకు ఇళ్ల వద్ద ఎవరైనా సరే బోరు వేసుకోవచ్చని ఎంపీడీవో విలేకరులకు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామసభల ద్వారా 952 సమస్యలు

**తంబళ్లపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో జరిగిన రెవెన్యూ గ్రామ సభల ద్వారా రైతుల నుంచి 952 సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తహసీల్దారు హరిప్రసాద్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిమాకులపల్లెలో 45 జుంజురపెంటలో 159 కొట్లపల్లిలో 73 ఎర్రసానిపల్లెలో 70, గంగిరెడ్డిపల్లెలో 128, కన్నెమడుగులో 78, రేణుమాకులపల్లిలో 102 మొత్తం 952 సమస్యలు వచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామసభలో జాయింట్ భూముల సమస్యలు, భూ సవరణలు, ముటేషన్, సర్వేలో సబ్ డివిజన్ పేర్లు మార్పులు, ఖాతాదారుల పేర్లు, మార్పు, చనిపోయిన వారి పాస్‌బుక్కులు మార్పు, చనిపోయిన వారి పాస్‌బుక్కులు మారుప్పు తదితర సమస్యలు వచ్చాయని వీటిపై అధ్యయనం చేసి యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేసినట్లు చెప్పారు. రైతులు ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గ్రంథాలయాల్లో సభ్యత్వం పొందండి



**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 18 ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరు శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారిని ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిలుగా వచ్చిన గోపినాథ్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాల ఆవశ్యకతను గురించి తెలిపారు. గ్రంథాలయం సభ్యత్వం పొంది పుస్తకాలను ఇంటికి తీసుకువెళ్లి చదువుకోవాలని సూచించారు. అలాగే కల్తీ ఆహారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అరవీటి చంద్రశేఖర్ మూఢనమ్మకాల గురించి పాట రూపంలో విద్యార్థులకు వినిపించారు.ఆ తరువాత క్విజ్ పోటి కార్యక్రమంలో 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రదోన ఉపాధ్యాయుడు గోపినాథ్ రెడ్డి, అరవేటి చంద్రశేఖర్, రిటైర్ జెవివి కన్వీనర్, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై గ్రామసభ

**కలికిరి, నవంబరు 18, ప్రభాతవార్త:**

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ సచివాలయంలో సోమవారం జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. పంచాయతీలోని ప్రజలకు, కూలీలకు, రైతులకు సంబంధించిన పనులపై గ్రామసభలో ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రెడ్డిబాషా మాట్లాడుతూ తమ గ్రామాలలోని కూలీలు వలసపోకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలన్నదే ఉపాధి హామీ ముఖ్యఉద్దేశమన్నారు. ఉపాధి హామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎం.ఆనంద్‌రెడ్డి, వాసనూరి చిన్నరెడ్డయ్య, శంకరయ్య, వాసనూరి వెంకటపతి, నాయకులు శ్రీనివాసులు, కొటాల చల్లయ్య, పంచాయతీ కార్యదర్శి జనీఫారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి విశేష స్పందన



**కలికిరి, నవంబరు 18, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన తహసీల్దారు కార్యాలయంలో సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ మహేశ్వరీభాయ్ ఆధ్వర్యంలో జరిగిన గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో మండలంలోని 14 పంచాయతీల నుంచి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్ల కోసం పలువురు రైతులు తమ రెవెన్యూ సమస్యలపై తహసీల్దారుకు అర్జీల రూపంలో ఇవ్వడం జరిగింది. స్పందించిన తహసీల్దారు అప్పటికప్పుడే తమ సిబ్బంది ద్వారా సర్టిఫికెట్లు మంజూరు చేశారు. పలు రెవెన్యూ సమస్యలు పరిష్కరించారు. మరిన్నింటిని వీఆర్వోల ద్వారా పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యలుంటే వెంటనే తమ దృష్టికి తీస్తే పరిష్కరిస్తానని తహసీల్దారు మండల ప్రజలకు సూచించారు. రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలపై ఇటీవల మండలంలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆ గ్రామ సభలలో 1100 అర్జీలు రావడం జరిగిందని ఆ సమస్యలన్నింటినీ పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలు గ్రామాల్లో ప్రజలు, రైతుల సమక్షంలో పరిష్కరిస్తున్నట్లు తహసీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావడంతో గ్రీవెన్స్‌డే కార్యక్రమం విజయవంతమైంది. కార్యక్రమంలో మండల సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలకు భద్రత నివ్వండి

**రాజంపేట,నవంబర్ 18,ప్రభాత వార్త :**



కూటమి కోసం పని చేసిన కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం భద్రత కల్పించి భరోసా ఇవ్వాలని అప్పుడే పార్టీ బలోపేతంగా ఉంటుందని ప్రముఖ న్యాయవాది వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు కొండూరు శరత్ కుమార్ రాజు అన్నారు. సోమవారం రాజంపేట నియోజకవర్గంలోని కూటమి నాయకులు కార్యకర్తలను ఆదరించేందుకు సమర్థవంతమైన నాయకుడు కావాలని టిడిపి మండల నాయకుడు గన్నే సుబ్బనరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి వెన్నుముక కార్యకర్తలే నన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు రాత్రింబవళ్లు ఆ జండాలను మోసి పార్టీ గెలుపుకోసం సర్వ శక్తులు వడ్డి కృషి చేశారన్నారు. నాయకులకు ఎవరు కష్టపడింది వారు తిరిగిన ప్రచారాల్లోనూ, వారు చేపట్టిన పాదయాత్రల్లోనూ కూటమి పార్టీలు నిర్వహించిన అనేక కార్యక్రమాలలో పాల్గొని నాయకుల కల్లెదుట వారి కష్టాలను చూపి కనబడ్డా కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం నాయకులు భరోసా ఇచ్చి సరైన భద్రత నిచ్చి వారిని ఆదరించి వారు నిలబెట్టిన ప్రభుత్వాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బనరసయ్యతో పాటు అనేక మంది కూటమి నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్త పరిచారు.

## దొడ్డిదేవర పూజా కార్యక్రమంలో పాల్గొన్న భూపేష్ రెడ్డి

**ముద్దనూరు నవంబర్ 18 ప్రభాతవార్త**



మండలం పరిధిలోని సొంపల్లి గ్రామంలో దొడ్డిదేవర గంగమ్మ జాతర సందర్భంగా గ్రామస్తులు ఆహ్వానం మేరకు సోమవారం నాడు జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలో తిరుగుతూ ప్రతి ఒక్క కార్యకర్తను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజా యాదవ్ మండల టిడిపి ఇన్చార్జ్ శివరామిరెడ్డి, మండల టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కమలాపురం సబ్‌జైలులు లీగల్ ఎయిడ్ క్లినిక్ విజిట్

**కడప లీగల్, నవంబరు 18, ప్రభాతవార్త:**

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారం ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ కమలాపురం సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలిపారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబరు 15100పై ప్రచారం నిర్వహించడం జరిగింది. ఏమైనా సమస్యలుంటే కమలాపురం మండల న్యాయ సమితులను మరియు జిల్లా న్యాయ సమితులను మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడపను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం సబ్ జైలు సూపరింటెండెంట్, ఖైదీలు పాల్గొన్నారు.

## నిత్యపూజకోనలో వైభవంగా శివపార్వతుల కల్యాణం

**సిద్దవటం, నవంబరు 18, ప్రభాతవార్త:**



కార్తీక 3వ సోమవారం సందర్భంగా మండల పరిధి వంతాటిపల్లె గ్రామం, లంకమల్ల అడవుల్లో వెలసిన శ్రీఇష్టకామేశ్వరి, నిత్యపూజేశ్వరకోనకు శివ భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మ వార్ల కల్యాణం తిలకించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఇన్‌ఛార్జి హోదాలో హాజరయ్యారు. ఆయనకు ఆలయ సంప్రదాయాలతో ఘనంగా స్వాగతం పలికారు. కల్యాణం సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించి స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. సందర్భంగా సుగవాసి మాట్లాడుతూ కార్తీక 3వ సోమవారం సందర్భంగా శివపార్వతుల సేవలో పాల్గొనడం నా జన్మసుకృతమని కోనలో మౌలిక వసతులపై భక్తులు స్థానిక ప్రజా ప్రతినిధులు సమస్యలు తీసుకొచ్చారని మహిళలకు స్నానపు గదులు, కల్యాణ కట్ట, రహదారి మరమ్మతులు, పంచలింగాల వరకు విద్యుత్తు సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని రాష్ట్ర ముఖ్య నేతలతో మాట్లాడి శివభక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు గీతాంజలి స్కూలు అధినేత ఎస్వీ రమణ, పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, కార్యదర్శి నాగమునిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుంకేసుల బాషా, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, యువ నాయకులు రాజా నాయుడు, జ్యోతి సుబ్బారెడ్డి, చెంచయ్య నాయుడు, పి.శ్రీనివాసులు, రామ్మోహన్ నాయుడు, ఎండోమెంట్ అధికారులు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## టిడ్కో ఛైర్మన్ అజయ్‌బాబును కలిసిన అతికారి కృష్ణ

**సిద్దవటం, నవంబరు 18, ప్రభాతవార్త:**



రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ సోమవారం ఏపీ టిడ్కో ఛైర్మన్ అజయ్‌బాబును తిరుమలలోని వకుల మాత నిలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతికారి కృష్ణతో పాటు కోడూరు మనీ, బలిజసేన అధ్యక్షుడు నరసింహ, దేరంగుల శ్రీకాంత్, పసుపులేటి గంగయ్య, అవ్వారు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై దృష్టి పెట్టాలి

**దువ్వూరు, నవంబర్ 18, ప్రభాతవార్త:**



గ్రామాలలో వచ్చే సమస్యలపై దృష్టి పెట్టాలని ఎంపీడీఓ రామ కృష్ణ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రజల నుంచి వచ్చిన వినతిపత్రాలను ఎంపీడీఓ, తహసీల్దార్ ఇక్బాల్ బాషలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో పరిశుభ్రత చర్యలు పటిష్టంగా అమలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. ఎక్కడ చెత్తచెదారం, మురికి లేకుండా చూడవలసిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. అలాగే రెవెన్యూ పరంగా ఉన్న అంశాలను, రీసర్వేలో వచ్చిన భూ సమ్యలను సరి చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి హరికృష్ణ, ఏఈ సుబ్రమణ్యం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య ఫార్మసి కళాశాలలో జాతీయ ఫార్మసీ ఉత్సవాలు

**రాజంపేట అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త:**

స్థానిక అన్నమచార్యా ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసి ఉత్సవాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. వారం రోజుల పాటు ఫార్మసీ ఉత్సవాలను చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.స్వర్ణలత తెలిపారు. ఫార్మసి వారోత్సవాల విశిష్టతను కోఆర్డినేటర్ డాక్టర్ పి.ద్వారకానాథ్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. అనంతరం ఫార్మసి వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిశేఖర్, వై.ప్రదీప్‌కుమార్, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ శ్రవణి కుమారి, డాక్టర్ హంస బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాం నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండి చోరి

**రాజంపేట అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త:**

రాజంపేట పట్టణం రాంనగర్ తిరుమల గిరిపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు హుండీ పగులగొట్టి దోచుకెళ్లారు. ఆలయంలోకి ఇనుప గేట్ తలుపుల రాడ్ తొలగించి ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ గర్భ గుడి ముందు ఉన్న హుండీని తీసుకువెళ్లి పోలీ చెరువు అలుగు వద్ద పగులగొట్టి అందులోని సొమ్మును దోచుకువెళ్లారు. గత ఏడాదిగా హుండీ లెక్కింపు జరగలేదని హుండీలో ఉన్న సొమ్మంతా దోచుకువెళ్లారని ఆలయ ధర్మకర్త చలపతి తెలిపారు. హుండీ పగులగొట్టి చెరువు అలుగు వద్ద ఉన్న విశయాన్ని రాం నగర్ ఎస్టీ కాలనీ వాసులు చూసి ఆలయ నిర్వాహకులకు తెలియజేశారు. పోలీసులు దొంగలను పట్టుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**కేవి.పల్లె, నవంబరు 18ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ, సీపీఐ అనుబంద సంఘాల రాష్ట్ర సమితిల పిలుపుమేరకు పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కూలీలకు ఐదు ఎకరాల సాగుభూమి ఇవ్వాలని తిమ్మాపురం గ్రామ పంచాయతీ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ మహేష్‌కు సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి వినతిపత్రం అందజేవారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయింపు ప్రక్రియ పూర్తిచేయాలని గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు గ్రామాలలో ఒకటిన్నర సెంటు పట్టణాలలో ఒక సెంటు చొప్పున కేటాయించడం జరిగిందని వాటి వలన పేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుత అధికారంలో ఉన్న తెదేపా ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు ఇస్తామన్నారు. వాటిని రై.5లక్షలు పెంచాలని ఇల్లు న్మించుకోవడానికి ఇసుక, సిమెంటు, కమ్మి తదితర ముడిసరుకు ఉచితంగా ఇవ్వాలని వారు డిమాండు చేశారు.

## పాఠశాల స్థలం సర్వే

**పీలేరు, నవంబరు 18 ప్రభాతవార్త:**



పీలేరు మండలం బాలంవారిపల్లె పంచాయతీ నూనెవారిపల్లె ప్రాథమిక పాఠశాల స్థలాన్ని రెవెన్యూ అధికారులు సోమవారం సర్వే నిర్వహించారు. ఇదే పాఠశాల స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఎంఈఓ లోకేశ్వరరెడ్డి తహశీల్దారు భీమేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఈఫిర్యాదు మేరకు సర్వేయర్ కిరణ్మయి ఆధ్వర్యంలో సంఘటనా స్థలానికి చేరుకుని సర్వే నిర్వహించారు. సర్వే నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని సర్వేయర్ తెలిపారు.

## డీలర్లు లబ్దిదారులకు
# మెరుగైన సేవలు అందించాలి



**పీలేరు, నవంబరు 18 ప్రభాతవార్త:**

చౌక దుకాణాల డీలర్లు అందుబాటులో ఉంటూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని తహశీల్దారు ఎం. భీమేశ్వరరావు తెలిపారు. సోమవారం పీలేరు మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు చౌకదుకాణాల నిర్వాహకులు, ఎండీఓ వాహనదారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రతినెల 1 నుంచి 18వ తేదీ వరకు ఎండీఓ వాహన నిర్వాహకులు తమకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం వినియోగదారులకు సేవలు అందించడం ఇష్టం లేనివారు తమకు కేటాయించిన వాహనాలను తిరిగి తమకు అప్పగించి విధుల నుంచి తప్పుకోవాలని హెచ్చరించారు. ఈనెల చౌక డిపోల ద్వారా వినియోగదారులకు బియ్యం, జొన్నలు, రాగులు, కందిపప్పు పంచదార అందుబాటులోకి తెస్తున్నామన్నారు. డీలర్లు కందిపప్పు కేజీ రూ.67కు, చక్కెర అర్ద కేజీ రూ.17 వంతున విక్రయించాలని ఆదేశించారు. వినియోగదారులు నుంచి తమకు ఎలాంటి పిర్యాదులు రాకుండా జాగ్రత్తలు నిర్వహించుకోవాలని దుకాణదారులకు తెలియజేశారు. ఈసందర్భంగా డీలర్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సురేంద్రరెడ్డి, పసుపులేటి వెంకటరమణ మాట్లాడుతూ లాక్‌డౌన్ సమయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికారులు తమ నుంచి గోనె సంచులు తీసుకెళ్లారని అయితే ఇంతవరకు వాటికి చెల్లించాల్సి న నగదును, బకాయి ఉన్న డీలర్ల కమిషన్ చెల్లించలేదని తమకు రావాల్సి న బకాయిలను వెంటనే చెల్లించి ఆదుకునేలా ప్రభుత్వానికి ప్రతిపాదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోదాము డీటీ అనిత, సీఎస్‌డీటీ విజయ్‌కుమార్, డీలర్లు, ఎండీఓ వాహనాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**పీలేరు, నవంబరు 18 ప్రభాతవార్త:**



స్థానిక గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ద్వితీయ శ్రేణి గ్రంథాలయంలో కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జడ్పీ మెయిన్ స్కూల్ హెచ్ఎం సురేంద్రరెడ్డి అధ్యక్షత నిర్వహించారు. కవి సమ్మేళనం కవులు మురళీధర్‌రాజు, సరస్వతి శ్రీరాములురాజు, భాస్కర్,నరసింహులు, షాహిద్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయం ముఖ్య ఉద్దేశ్యం వాటిని ఏవిధంగా ఉపయోగించుకోవాలి అనే అంశంపై విశదీకరించి పద్యాలతో, పాటలతో వివరించారు. పిల్లలు అందరూ సభ్యత్వం తీసుకోవాలని సూచిస్తూ పిల్లలను ఉత్తేజ పరచడానికి హెచ్ఎం సురేంద్రరెడ్డి, భాస్కర్, గ్రంథాలయ సభ్యత్వం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అమరనాథ్, మంజుల పాల్గొన్నారు.

## 123 మంది పేర్లతో చెక్కెర్లు కొడుతున్న జాబితా

**రాజంపేట,నవంబర్ 18,ప్రభాత వార్త :**

రాష్ట్రంలోని ఏపీయండీసీ ఖనిజాభివృద్ధి సంస్థ వివిధ ప్రాంతాల్లో పని చేసే అవుట్ సోర్స్, కాంట్రాక్ట్, ట్రైనీల క్రింద పని చేసే వివిధ హోదాలు కలిగిన సుమూరు 300 మంది ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ జాబితా సోమ, మంగళ వారాల్లో వెలువడనున్నట్లు కూడా తెలుస్తోంది. సోమవారం 123 మందితో తయారైన జాబితా కూడా విడుదలై చెక్కెర్లు కొడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాల్లోని కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగుల్లో గుబులు పుట్టించింది. దీంతో గనుల అభివృద్ధి కోసం స్థిర, చెరాస్తులను, భూములను, సర్వం కోల్పోయిన డైంజర్ జోన్ భాతితులైన నిరాశ్రయులకు ఉద్యోగాలు కల్పించి ఆశ్రయం ఇస్తారన్న ఆశలు చిగురిస్తున్నాయి ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే స్థానికులకు నోచుకోని డైంజర్ జోన్ బాధితులకు అందని ఉద్యోగాల కోసం నేటి పాలకులు, డైంజర్ జోన్ బాధితులు వారి సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పడిన కమిటీలు బోగస్ ఉద్యోగుల జాబితాను తొలగించాలని, సర్వం కోల్పోయి నిరాశ్రయులైన డైంజర్ జోన్ బాదిత కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంస్థ యాజమాన్యానికి జాబితా రూపంలో అందజేసి కోరడం జరిగింది. దీంతో మొదటి విడతగా వారంలోపు 267 మంది ఉద్యోగులను తొలగించేందుకు రాష్ట్రంలోని ఎపీఎండీసీ సంస్థ క్రింద ఉన్న ద్వారకా తిరుమల, జార్కండ్, మంగంపేట, సీమకుర్తుల్లో, విజయవాడ ప్రధాన కార్యాలయాల్లో ఉండే పరిపాలనా కార్యాలయాలకు ఈ లేఖను అందజేయనున్నట్లు తెలిసింది. ఇప్పటికే విజయవాడ, చీమకుర్తి, ద్వారకా తిరుమల, జార్ఖండ్‌లో పని చేసే ఓ స్థాయి హోదా కల్గిన అవుట్ సోర్స్, కాంట్రాక్ట్ లకు పోస్టు ద్వారా కూడా ఉస్టింగ్ లెటర్లు అందినట్లు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంస్థ ఉద్యోగస్తుల్లో సోమవారం బాగానే చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది.

## తపోవనం ఆశ్రమంపై ఆంక్షలు తగవు

**వేంపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త :**

పాపఘ్ని నదీతీరాన ఉన్న శ్రీప్రేమానంద ఆశ్రమం తపోవనంపై ఆంక్షలు విధించడం శోచనీయం అని భాజపా నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె.రామచంద్రారెడ్డి, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్‌లు అన్నారు. ఈ మేరకు ఆశ్రమానికి వచ్చే భక్తులతో కలిసి సోమవారం నిరసన తెలిపి స్థానిక నాయకులతో కలిసి అసిస్టెంట్ కమీషనరు వెంకట సుబ్బయ్యకు వినతిపత్రం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 29ఏళ్ల నుండి ప్రేమానంద స్వామి వారానికి ఆరు రోజులు తపోనిష్ట ద్వారా ధ్యానంలో ఉంటూ ఒక్క సోమవారం మాత్రమే ఇక్కడికి వచ్చే భక్తులకు దర్శనం ఇచ్చి వారికి తన ఉపన్యాసాలతో హిందూ ధర్మ ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తున్నారన్నారు. ప్రతి సోమవారం 300మంది భక్తులకు అన్నదానం చేస్తున్నారన్నారు. అలాంటి ఆశ్రమ సూచిక బోర్డును గండి దేవస్థానం అధికారులు తొలగించడం దారుణం అన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను అధికారులు మానుకోవాలని కోరారు. దేవాలయాలను, ఆశ్రమాలను కాపాడాల్సి న అధికారులే ఇలా చేస్తే ఇంక ఎవరికి చెప్పుకోవాలని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత లక్ష్మిరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు దొంతుసుమన్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సునీల్‌కుమార్, బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సోమ దశరథ రాయల్, రాజారెడ్డి, గంగారెడ్డి, ఉమామహేశ్వరి, హిందూ సంఘాలు, ప్రేమానందస్వామి పాల్గొన్నారు.



## మొబైల్ ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాజుపాళెం, నవంబరు18, ప్రభాతవార్త.**

మండల పరిదిలోని అర్కటవేముల, చిన్నశెట్టిపల్లె గ్రామాలలో ఏర్పాటు చేయు మొబైల్ ఆదార్‌కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ రమణారెడ్డి తెలిపారు. 19వతేది నుండి 21 తేది వరకు అర్కటవేముల గ్రామసచివాలయంలో, 22నుండి చిన్నశెట్టిపల్లె గ్రామంలోని గ్రామసచివాలయంలో ఆధార్ కేంద్రాలను ఎర్పాటుచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రాలలో 5సంవత్స రాలలోపు పిల్లలకు ఆధార్ అప్‌డేట్, మరియు ఇతరులకు చిరునామ, ఫోటో, పుట్టిన తేది, వేలిముద్రల అప్‌డేట్, ఫోన్‌నంబరు లింకు చేయుటకు అవకాశం ఉన్నదని ఈఅవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎపిడిఓ తెలిపారు.

## అక్రమ మద్యం పట్టివేత

**కాశినాయన నవంబర్ 18 (ప్రభాతవార్త):**

అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న రామలక్ష్మయ్య, అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోరుమామిళ్లలోని సీతారామపురం వద్ద మద్యం రవాఆణా చేస్తున్నట్లు తమకు వచ్చిన సమాచారం మేరకు దగ్గుపాటి రామలక్ష్మయ్యను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

## హర హర.. మహాదేవ.. శంభో శంకరా..!!

**పులివెందుల, నవంబరు 18, ప్రభాతవార్త :**



పులివెందుల మండలంలోని శైవక్షేత్రాలు కార్తీకమాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని శివన్నామస్మరణతో మార్మోగాయి. భక్తులు పులివెందులలోని మిట్టమల్లేశ్వరాలయం, మండలంలోని నామాలగుండు సిద్ధలింగేశ్వరాలయం, కోన గవేశ్వరస్వామి, గుండాలయ్యకోన మల్లికార్జునుడు, పంచలింగాల కోన మల్లేశ్వరస్వామిలను దర్శించుకుని పూజలు చేశారు. మహిళలు ఆలయ ప్రాంగణాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. హరహర మహాదేవ శంభోశంకరా.. భక్తుల నామస్మరణతో శైవక్షేత్రాలు మార్మోగాయి. ఆయా ఆలయాల వద్ద నిర్వాహకులు, దాతలు అన్నదానం చేశారు.

## చిత్రలేఖన పోటీల్లో పాల్గొనండి

**పులివెందుల రూరల్, నవంబరు 18, ప్రభాతవార్త :**



ఈనెల 24వ తేదీ ఆదివారం చిత్రావతి చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు బాలోత్సవ కమిటి జిల్లా అధ్యక్షుడు గుర్రాల గోపాల్, కార్యదర్శి లక్ష్మిరాజాలు ఒక ప్రకటనలో తెలిపారు. పులివెందులలో సోమవారం వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారికి వివిధ కళల పట్ల ఆసక్తి పెంచేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. 6, 7 తరగతుల విద్యార్థులకు మా కుటుంబంపై బొమ్మ గీయడం, 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై బొమ్మ గీయడం పోటీలు ఉంటాయన్నారు. విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనాలని వారు కోరారు.

## డిసెంబరు 15న ఛలో కడపను విజయవంతం చేయండి

**పులివెందుల రూరల్, నవంబరు 18, ప్రభాతవార్త :**

డిసెంబరు 15వ తేదీన ఛలో కడపను విజయవంతం చేయాలని ధార్మిక సభ సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముఫ్తి మాసూం సాహెబ్, జిల్లా అధ్యక్షుడు హమీద్ హుసేన్, పులివెందుల సంస్థ అధ్యక్షులు మౌలానా అబ్దుల్లా కోరారు. సోమవారం పులివెందులలో జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముఫ్తి మాసూం సాహెబ్ మాట్లాడుతూ భిన్న సంస్కృతులకు విభిన్న సాంప్రదాయాలకు అనేక భాషలకు, రీతులకు భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం అన్నారు. ప్రతి ఒక్కరు సమావేశంలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు నూరుల్లా, బాబాఫక్రుద్దీన్, రఫి, సర్దార్‌వలి, గఫూర్, ముఫ్తి కలిముల్లాహ్, మౌలానా అబ్దుల్ రెహమాన్, మౌలానా అబ్దుల్ రహీమ్, హఫీజ్, ఇస్మాయిల్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రాయలసీమకు బీజేపీ ఒక శనిగ్రహం

**వేంపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త :**



రాయలసీమకు బీజేపీ ఒక శనిగ్రహం అని, టీడీపీ, వైకాపాలు రాహుకేతువులని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. 1928 నవంబరు 18న నంద్యాలలో కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఆంధ్ర మహాసభలో దత్తమండలం బదులు రాయలసీమ అని ఈ ప్రాంతానికి పేరు పెట్టారని తులసిరెడ్డి గుర్తుచేశారు. రాయలసీమ అనే పేరు ఆత్మగౌరవానికి, ఆత్మాభిమానానికి, రాజసానికి ప్రతీక అని కొనియాడారు. రాయలసీమ వెనుకబాటు తనాన్ని పోగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయన్నారు. రాయలసీమలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వేరేచోటికి తరలించవద్దని, రాయలసీమకు అదనపు చేయూత ఇవ్వాలని తులసిరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఉత్తన్న, బద్రి, వెంకటేష్, బాలం సుబ్బరాయుడు, రవి, నాగరాజు పాల్గొన్నారు.

## రాకేష్‌ను కలిసిన... వెంకటసుబ్బయ్య

**బద్వేలు అర్బన్, నవంబర్ 18 (ప్రభాతవార్త):**



ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన దూండి రాకేష్‌ను సోమవారంఏపీ ఆర్యవైశ్య స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య ఆయనకు పలు సమస్యలను విన్నవించారు. ఇందులో భాగంగా వెనుకబడిన ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పోరేషన్ రుణాలు అందేలా కృషి చేయాలని వారు కోరారు. అలాగే తమ పదవికి వన్నెతెచ్చేలా నిరంతరం ఆర్యవైశ్య అభివృద్ధికి పాటు పడాలంటే ఇందుకు మీ సహకారం అవసరమని తెలిపారు. ఇందుకు స్పందిం చిన రాకేష్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో తాను చేసిన సేవలను గుర్తించి తనకు ఈ పదవి రావడం ఆనందంగా ఉందని , ఈ పదవితో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలకు అన్ని విధాలా తప్పక సహా య సహకారాల అందజేస్తామని తెలిపారు.

## టీడీపీ సభ్యత్వ నమోదులో పాల్గొన్న సుగవాసి

**సిద్దవటం, నవంబరు 18, ప్రభాతవార్త:**

మండలంలోని మాధవరం-1, 2, 3 టీడీపీ సభ్యత్వ నమోదులో సోమవారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ పాల్గొంటున్నారని కార్యకర్తలు కృషి పట్టుదల మరవలేనిదన్నారు.

## పైలేరియా ప్రోగ్రాంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

**సిద్దవటం, నవంబరు 18, ప్రభాతవార్త:**

మండలంలోని కమ్మపాలెం గ్రామంలో బోధకాలు రక్తపూతల సేకరణలో భాగంగా ఫైల్ ఏరియాస్ ప్రోగ్రాంపై ప్రజలకు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి పీహెచ్ వైద్యాధికారి డా.రంగ లక్ష్మీ సోమవారం మాట్లాడుతూ బోధకాలు అనే వ్యాధి దోమ కుట్టడం వల్ల వస్తుందని రాత్రివేళల్లో దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని ఆమె తెలియజేశారు.


ఎ.పిఎస్పీడిసీఎల్ మైదుకూరు డివిజన్

1) 33/11kv టేకూరుపేట సబ్‌స్టేషన్

2) 33/11kv తిప్పరాజుపల్లె (తంగేడుపల్లె) సబ్‌స్టేషన్ల నందు మెయింటెనెన్సు చేయుట కొరకు ITI (ఎలక్ట్రికల్) పాసైన అభ్యర్థులు కావలయును. (స్థానికులకు మాత్రమే). ITI (ఎలక్ట్రికల్) పాసైన అభ్యర్థులు ఈ క్రింద కంటాక్టర్లను సంప్రదించవలయును.

P. నరసారెడ్డి, సెల్ : 9440691889

G.వెంకటసుబ్బయ్య, సెల్ : 9440178818

# అర్హులైన పేదలకు నివాస స్థలాలు ఇచ్చేవరకు పోరాటం ఆగదు



లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 18 ప్రభాత వార్త

అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఇవ్వకపోతే పోరాటం ఆగదని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు అనంతరం తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి పనులు నిమిత్తం పట్టణాల్లో నివసిస్తున్న చాలా మంది నిరుపేదలకు ఇప్పటికీ సొంత నివాసం లేక మానసికంగా ఆవేదన చెందుతున్నారని నాటి ప్రభుత్వం గొప్ప కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలు చూపించి వెంటనే ఐదు లక్షల రూపాయలు రుణం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈ దరఖాస్తులను ప్రభుత్వం పరిశీల చేయాలని వార్డు సచివాలయాల్లో పరిష్కారం కాకుంటే కలెక్టరేట్ దగ్గర వందలాది మంది పెద్ద ఎత్తున ధర్నాకు సిద్ధమవుతామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర సిపిఐ నాయకులు కే ఓబులేష్ సిపిఐ కార్యకర్తలు ప్రమీల సుబ్బమ్మ భాగ్య చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న టిడిపి సభ్యత్వం



యర్రగుంట్ల నవంబర్ 18 ప్రభాతవార్త

పట్టణంలోని 6 వ వార్డు లోని క్రాంతి నగర్‌లో సోమవారం తెలుగు దేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నాగేశ్వరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు ఆదేశానుసారం ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరి దగ్గర మంచి స్పందన లభిస్తూ రెండు వందలకు పైగా సభ్యత్వాలు నమోదు అయ్యాయని, ప్రతి ఒక్క కార్యకర్త రూ.100 చెల్లించి సభ్యత్వ నమోదు చేసుకొని ఐదు లక్షల వరకు ప్రమాద బీమా పొందగలరని తెలిపారు.

## రాజోలి ఆనకట్ట కడితే చంద్రబాబు పేరు శాశ్వతంగా ఉంటుంది

మైదుకూరు, నవంబర్ 18, ప్రభాతవార్త:



మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గంలో కుందూ నది పైన రాజోలి ఆనకట్ట కట్టాలని వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రాజోలి ఆనకట్ట కడితే కేసీ కెనాల్ కింద 96 వేల ఎకరాలలో ప్రజలకు మంచి జరుగుతుందని కేసి కెనాల్ కింద ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, కడప నాలుగు నియోజకవర్గ రైతులకు మంచి జరుగుతుంది రైతులకు పంటలు పండి ఆర్థికంగా బలపడతారని మళ్ళీ పనులు చేయాలని అంతేకాకుండా గతంలో ఉన్న కాంట్రాక్టర్ వర్క్ చేపట్టలేదు కాబట్టి తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా పనులు చేపట్టితే బ్రహ్మ సాగర్ తెలుగు గంగ కాలువ ద్వారా ఎన్టీఆర్ పేరు శాశ్వతంగా ఎలా ఉన్నదో రాజోలి ఆనకట్ట కడితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పేరు కూడా శాశ్వతంగా నిలబడి పోతుందని తెలియజేసుకుంటూ మా నాలుగు నియోజకవర్గాల ప్రజలకు రాజోలి జీవనాడి కాబట్టి ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను రాజోలి ఆనకట్ట పనులు చేయాలని తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా కోరుతున్నానని తెలియజేశారు.

# సృజనాత్మకథను వెలికితీసేందుకే చిత్రలేఖన పోటీలు



యర్రగుంట్ల నవంబర్ 18 ప్రభాతవార్త

యర్రగుంట్ల పట్టణంలో సోమవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కృష్ణ చైతన్య పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించడమైనది. ఈ చిత్రలేఖనం పోటీలలో కృష్ణ చైతన్య స్కూల్ 7 8 తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 50 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఉమాదేవి, కృష్ణ చైతన్య స్కూల్ హెడ్మాస్టర్ రామ్మోహన్ రెడ్డి, కోటం ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్, రీడర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

అట్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :



మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న అర్జీలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అట్లూరు తాసిల్దార్ సుబ్బ లక్ష్మమ్మ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆమె సిబ్బందితో మాట్లాడుతూ ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి సంబంధిత వీఆర్వోలకు పంపారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో తాసిల్దార్ పాల్గొని ప్రతి అర్జీని సమగ్ర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించలేని పక్షంలో అర్జీదారులు కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంకు వెళ్లి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తారన్నారు. కలెక్టర్ నుండి అందరికీ ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. అలా జరగకుండా సమస్యలు ఇక్కడే పరిష్కరించ దానికి కృషి చేయాలని కోరారు. ప్రజావేదిక కార్యక్రమంలో ఎంఈఓ విలియం రాజు, ఏవో రామకృష్ణయ్య, డిప్యూటీ తాసిల్దార్ శిరీష, ఆర్ ఐ వెంకటరమణ, వీఆర్వోలు నాని, దొరబాబు, దస్తగిరి, సుబ్బన్న, వెంకట సుబ్బమ్మ, జూనియర్ అసిస్టెంట్ వేణు, బండయ్య, తదితరులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని చత్తీస్గడ్ వాసి మృతి

మదనపల్లెక్రైం, నవంబర్ 18 ప్రభాతవార్త



కురబలకోట మండలంలోని అంగళ్లు ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర ఆదివారం అర్థరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతిచెందిన యువకుడి ఆచూకీ లభించినట్లు ముదివే డిఎస్ఐ దిలీప్ కుమార్ సోమవారం మధ్యాహ్నం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం లోని కురబలకోట మండలం అంగళ్లు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ గుర్తు తెలియని యువకుడు దుర్మరణం చెందిన విషయం పాటకులకు తెలిసిందే అన్నారు. ఘటన జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచిన అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వా సుపత్రిలోని మార్చలేక తరలించామన్నారు. మృతుని ఆచూకీ లభించిందని చెప్పారు. మదనపల్లి శీలిజు బోర్ వెల్స్ లో పనిచేస్తున్న చత్తీస్గడ్ రాష్ట్రం జార్ఖండ్‌కు చెందిన రామ్ సింగ్ కోమటి(22) గుర్తించామన్నారు.

# ఆచరణాత్మక జ్ఞానం కోసమే పారిశ్రామిక సందర్శన

గాలివీడు, నవంబర్ 18(ప్రభాతవార్త):



విద్యార్థుల్లో ఆచరణాత్మక జ్ఞానం పెంపొందించడం కోసం పారిశ్రామిక సందర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు మొహిద్దీన్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు పారిశ్రామిక సందర్శన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా పీఎం శ్రీ స్కూల్‌లో నిర్వహించిన ఒకేషనల్ కోర్సులో పని అనుభవంలో భాగంగా 9, 10వ తరగతుల విద్యార్థులకు టైం సెంటర్ ఫర్ లర్నింగ్ లిమిటెడ్ కంపెనీ తరపున పట్టణంలోని జీమార్ట్ సూపర్ మార్కెట్‌ను విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా రిటైల్ రంగానికి సంబంధించిన పలు విషయాలను షాపు యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరయ్య, శివారెడ్డి, సుబ్బరాయుడు, నాగరాజు, శివనాయక్, పీడీ గంగరాజు, ఒకేషనల్ కోఆర్డినేటర్లు బారుశ్రీను, పైడి కార్తీక్, ఒకేషనల్ ఉపాధ్యాయులు వెంకటేశ్వరి, ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

# టౌన్‌బ్యాంకు ఎన్నికలకు 22న నామినేషన్ల స్వీకరణ

## ఎన్నికల అధికారి దుర్గమ్మ

మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె కోఆపరేటీవ్ టౌన్ బ్యాంకు ఎన్నికలకు సంబంధించి ఈనెల 22న నామినేషన్ల స్వీకరణ ఉదయం 10గంటల నుంచి 4 గంటల వరకు ఉంటుందని ఎన్నికల అధికారి బి.దుర్గమ్మ తెలిపారు. సోమవారం టౌన్‌బ్యాంకులో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 23న నామినేషన్ల పరిశీలన, 24న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. ఎన్నికల పోటీల్లో ఉన్న అభ్యర్థుల తుదిజాబితా అదేరోజు ప్రకటించడం జరుగుతుందన్నారు. 29న పట్టణంలోని బెంగుళూరు రోడ్డులో ఉన్న మున్సిపల్ నెహ్రు పాఠశాలలో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పోలింగ్ నిర్వహణ ఉంటుందన్నారు. ఓట్లు లెక్కింపు అదేరోజు జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో ఓట్లు ఉన్న అభ్యర్థులు బ్యాంకు నుంచి గుర్తింపుకార్డులు తప్పనిసరిగా పొందాలన్నారు. రెండు ఫోటోలు, ఆధార్‌కార్డుతో బ్యాంకులో సంప్రదించి గుర్తింపుకార్డును తీసుకోవాలన్నారు. సభ్యులకు ఫైనల్ ఓటర్ జాబితా కూడా బ్యాంకులో వెల్లడించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిఈఓ పివి.ప్రసాద్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారన్నారు.

# పేదల ఇళ్ళస్థలాలు కోసం బికెఎంయు ధర్నా




ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త :

పేదలకు ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ రాష్ట్రసమితిలు ఆధ్వర్యంలో పేదుల ధర్నా నిర్వహించారు. సోమవారం రూరల్ మండలంలోని సిటిఎం-1 సచివాలయం, బికెపల్లి సచివాలయాల వద్ద బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణప్ప, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ కాటయ్యల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పేదలకు మూడుసెంట్లు ఇంటిస్థలం, పట్టణాల్లో రెండుసెంట్లు ఇంటిస్థలం కేటాయింపు చేయాలన్నారు. అర్హులైన నిరుపేదలు ఇంటిస్థలాలు లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అర్హులు అయిన వారందరికి ఇండ్లుస్థలాలు మంజూరు చేసి పక్కాగృహాలు నిర్మించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రామక్రిష్ణ, నీలమ్మ, నిర్మలమ్మ, కుమారి, మల్లికార్జున, పాపులమ్మ, రాజమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అన్నిటిని అమలు చేయాలి



మైదుకూరు, నవంబర్ 18, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కె.ఎం.యు) రాష్ట్ర పిలుపులో భాగంగా మైదుకూరు తహసిల్దార్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మైదుకూరు తహసిల్దార్ రాజా సింహ నరేంద్ర గారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మైదుకూరు నియోజకవర్గం కార్యదర్శి శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్‌లు మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు గ్రామీణ ప్రాంతాల లో మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలాన్ని దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, వందలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని వాటిని ప్రభుత్వం స్వాధీన పరుచుకొని భూమిలేని పేద రైతులకు ఒక ఎకరా భూమిని ఇవ్వాలని, గత ప్రభుత్వం కన్నా మిన్నగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయాలని. పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలను, ఆందోళనలను తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలు, ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 18 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని అక్రమ కట్టడాలు మరియు మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మలదిన్నె సుధాకర్ మాదిగ మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ కమిషనర్ ఛాంబర్ లో కలిసిన ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలో అనేక చోట్ల మున్సిపల్ స్థలాల ఆక్రమణ, అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మించారని అన్నారు అలాంటి వాటిని కొంతవరకు తాము గుర్తించి 18 చోట్ల ఉన్నాయని ఆధారాలతో సహా మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశామన్నారు. ఒక దళిత నాయకుడిగా ఉన్న తాను పెద్దమ్మ గుడి దగ్గర నిర్మించిన రెండు గదులను కోర్టు ఆదేశాల మేరకు తొలగిస్తున్నట్లు చెప్పిన కమిషనర్ పట్టణంలోని పలుచోట్ల నిర్మించిన అక్రమ కట్టడాలు మున్సిపల్ ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకుని నిజాయితీ గల అధికారిగా నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాము ఫిర్యాదు చేసిన 18 చోట్ల మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకుంటే తాము స్వాగతించి సన్మానం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని దళిత నాయకులు ఎంఎస్పి నాయకులు రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు పులివెందుల కృష్ణమూర్తి కొండాపురం నాగ సుబ్బరాయుడు ఎస్సీ జనసేన నాయకులు రాజు సుబ్బరాయుడు ఓబులేసు కొండయ్య శిఖామణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు



కడప కార్పొరేషన్, నవంబర్ 18 ప్రభాతవార్త:

వారోత్సవాలలో భాగంగా కడప జిల్లా కేంద్ర గ్రంథాలయం అధికారులు సోమవారం కడప మునిసిపల్ హై స్కూల్‌లో 8,9,10 వ తరగతి విద్యార్థులకు చదవడం - చూడడం అనే అంశం పైన, అలాగే ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు మత్తు పదార్థాలు - సమాజంపై వాటి దుష్ప్రభావం అనే అంశం పై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సాయంత్రం కడప మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్ లో కడప నగరంలోని 6,7 వ తరగతి విద్యార్థులకు ఏదైనా మొక్క అనే అంశంపైన 8,9,10 వ తరగతి విద్యార్థులకు సేదతీరుతున్న జింక అనే అంశం, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు కోడిపిల్లలు అనే అంశం పై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ.అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్లు బాబ్జి, సుబ్రహ్మణ్యం, రాజ్ కుమార్, శ్రీనివాసాచార్, మనోహర్ పాల్గొన్నారు.

# భక్తుల వినతితో వీధిలైట్ల ఏర్పాటు

ముద్దనూరు. నవంబర్ 18. ప్రభాతవార్త:



ముద్దనూరు పట్టణంలోని గత కొంతకాలంగా వీధిలైట్లు పనిచేయకపోవడంతో భక్తుల విజ్ఞప్తి మేరకు కార్తీక పౌర్ణమి సందర్భంగా ముద్దనూరు పట్టణ పరిధిలోని శివాలయం, వరదాంజనేయ స్వామి ఆలయం, ప్రాథమిక వైద్యశాల, రహదారిలో వీధిలైట్లు పనిచేయకపోవడంతో భక్తులు స్థానిక ప్రజలు ఈవోపీఆర్డి వీరభద్రుడు తో విన్నవించగా, ఈవో పి ఆర్ డి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి నరసింహులు సోమవారం నాడు వీధిలైట్లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో భక్తులు పంచాయతీ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూరులో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



చెన్నూరు, నవంబర్,18 ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం గ్రంథాలయ అధికారి కే. హరికృష్ణ ఆధ్వర్యంలో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దాదాపు 60 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ ఏ.సి వెంకటేశ్వర్లు మరియు తెలుగు ఉపాధ్యాయురాలు లక్ష్మీదేవి. గ్రంథాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కౌమారదశ విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలి



చిన్నమండెం, నవంబర్ 18, ప్రభాతవార్త:

చిన్నమండెం స్థానిక ఆదర్శ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పోలీసుల డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కౌమార దశ విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాయచోటి రూరల్ సిఐ ఎన్.వరప్రసాద్ మాట్లాడుతూ కౌమార దశలో విద్యార్థినిలు లోనయ్యే సామాజిక సమస్యలు, సామాజిక స్పృహతో పాటు విద్యార్థినిలు ఎలా మెలగాలి, పాఠశాల, కళాశాలలో ఉపాధ్యాయులతో సత్సంబంధం, ఉన్నత ఆశయాలే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలన్నారు. అప్పుడే అనుకున్న లక్ష్యం చేరతారని అన్నారు. తద్వారా ఉపాధి, వివాహం, కుటుంబ వ్యవస్థలు బలపరిచి సమాజ శ్రేయస్సు చేకూరుతుందని విద్యార్థినిలకు సూచించారు. చెడు అలవాట్లకు, మత్తు పానీయాలకు బానిసలై తమ వ్యక్తిగత జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలియజేశారు. దిశా ఆఫ్ చట్టాల ద్వారా విద్యార్థినిలకు సామాజిక భద్రత ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఎన్ఎస్ఎస్ పిఓ నవీన్ కుమార్, సుబ్బరాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తుల సందడితో వర్ధిల్లుతున్న వృషభేశ్వర ఆలయం

రైల్వేకోడూరు నవంబర్ 18 ప్రభాతవార్త.

పట్టణంలోని కొత్త కోడూరు సమీపంలో వెలసి ఉన్న వృషభేశ్వర ఆలయానికి కార్తీక పవిత్ర మాస సందర్భంగా భక్తుల తాకిడి రోజురోజుకు పెరుగుతోంది గత కొన్నేళ్ల క్రితం మట్టి కోసం తవ్వుతుండగా అతి పూరతన వృషవేశ్వర విగ్రహం నందీశ్వరుని విగ్రహం బయటపడటంతో స్థానికులు అక్కడే వృషభేశ్వర ఆలయానికి శ్రీకారం చుట్టి విగ్రహాలను ప్రతిష్టించి నిత్యం పూజలు చేస్తూ ఉన్నారు. ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం లోకి వస్తున్న వృషవేశ్వరాలయం పవిత్ర గుంజన నది ఒడ్డున కొత్త కోడూరులో వెలసి ఉందని తెలుసుకుంటున్న మహిళా భక్తులు కార్తీక మాసం సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొని వృషవేశ్వర స్వామిని, నందీశ్వరుని దర్శించుకుని భక్తులు కార్తీక దీపోత్సవాలను అధిక సంఖ్యలో నిర్మాణానికి శంకుస్థాపన చేసి బేస్ మట్టం వరకు పూర్తి చేశారు త్వరలో వృషవేశ్వరాలయాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి కోడూరు ప్రజలకు గుంజిన నది తీరాన సుందరమైన వృషవేశ్వర ఆలయాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఆలయ నిర్వాహకులు తీసుకుంటున్నారు.

# లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం శుభ పరిణామం

తంబళ్లపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో భవిష్యత్తులో రైతులకు, వినియోగదారులకు విద్యుత్తులో ఓల్టేజ్ సమస్య పరిష్కారం శుభ పరిణామమని విద్యుత్తు శాఖ ఎస్ఈ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన కన్నెమడుగు, గోపిదిన్నె సబ్ స్టేషన్లలో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను లాంఛనంగా ప్రారంభించారు. రైతులకు, వినియోగదారులకు సకాలంలో విద్యుత్తు సరఫరా చేసి విద్యుత్తు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. వినియోగదారుల నుంచి విద్యుత్తు బిల్లులు సర్ ఛార్జి పడకుండా చెల్లింపులు చేసేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం తంబళ్లపల్లె సబ్‌స్టేషన్‌లోలో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి కెపాసిటర్ బ్యాంకులు ప్రారంభించారు. ఆయన వెంట డీఈ గంగాధరం, ఏడీఈ గోవిందరెడ్డి, మదనపల్లి ఏడీఈ సురేంద్రనాయక్, ప్రాజెక్టర్ ఏఈ రజాక్, కాంట్రాక్టర్ సూరి, ఏఈ శేషు, లైన్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, లైన్‌మెన్లు శంకర, శేషు, ప్రభాకర్, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డుకు అడ్డంగా ప్రహరి నిర్మించారని ఫిర్యాదు

చిన్నమండెం, నవంబర్ 18 ప్రభాతవార్త,



మండలంలోని వండాడి గ్రామం ఉప్పరపల్లెలో రోడ్డుకు అడ్డంగా ప్రహరీగోడ నిర్మించారని ఆ గ్రామానికీ చెందిన ప్రజలు కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. అలాగే సోమవారం చిన్నమండెం ఈఓపిఆర్డి శేకర్ నాయక్‌కు వినతిపత్రం ఇచారు. పిర్యాదు మేరకు గ్రామంలో దశాబ్దాలనుండి రెండు వీదులను కలుపుతూ రోడ్డు వుంది. ఆ రోడ్డుకు సిమెంట్ రోడ్డు కూడా నిర్మించారు. అయతే ఇటీవల ఆ గ్రామానికి చెందిన జొన్నవరం వెంకట్రామరెడ్డి,అతనికుమారులు కలసి రెండు రోడ్లకు దారి లేకుండా ఒక వైపు పడమర దిశలో రోడ్డును తవ్వి దౌర్జన్యంగా ప్రహరీ గోడ నిర్మాణం చేశారు. దీంతో ఒక వీది నుండి మరొక విదికి వెళ్ళడానికి ఇబ్బంది కరంగా కరంగా మారింది. గత నెల 10వ తారీకు తహాశీల్దార్ కు పిర్యాదు చేసినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇకనైనా దారి సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని గ్రామస్థులు కోరారు.

# ఘనంగా గౌరీ నోములు



చిన్నమండెం, నవంబర్ 18 ప్రభాతవార్త,

మండల కేంద్రంలోని శివాలయంలో కార్తీక మాసం సోమవారం నాడు గౌరీ నోములను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోములు వున్న వారు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని పరమశివునికి అభిషేకాలు పూజలు నిర్వహించి నైవేద్యం పెట్టారు. అనంతరం భక్తులందరూ ఆలయ ప్రాంగణంలో సామూహికంగా నోములకు తెచ్చిన పూజ సామాగ్రితో గౌరీ అమ్మవారిని తీర్చి అర్చకుని వేదమంత్రాల మధ్య నోములను భక్తి తో నోముకొన్నరు. భక్తితో కొబ్బరికాయలు కొట్టి చల్లంగా చూడమ్మాగౌరమ్మాఅంటు ఒమొక్కుకొన్నరు. అనంతరం కుటుంబ సభ్యులు నోము దారాలను కట్టుకున్నారు. ఇలా ప్రతిఏడాది నోములువున్నవారు కార్తీకమాసంలో సోమవారం రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

## దళితుల వ్యవసాయ భూములకు దారి సౌకర్యం కల్పించాలి



చిన్నమండెం, నవంబర్ 18 ప్రభాతవార్త,

చిన్నమండెం మండలం బోనమల దళితవాడ ప్రజల వ్యవసాయ భూములకు దారి సౌకర్యం కల్పించి, న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దళిత దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చిన్నమండెం మండల తహసిల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళితవాడ గ్రామస్తులతో కలిసి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ, 25 కుటుంబాలు కలిగిన బోనమల దళితవాడ ప్రజలకు, వారి గ్రామానికి ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో, 25 కుటుంబాలకు గాను 100 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయని తెలిపారు. గతము నుండి వీరు గొల్లపల్లిలో నుండి ఉండిన, బండ్ల బాటను వినియోగించుకుంటూ వ్యవసాయం చేసుకునే వాళ్ళని తెలిపారు. అయితే బోనమల కస్పాకు చెందిన ఇరువురు వ్యక్తులు వారి భూముల బౌండరీలకు కంచి వేయడం కారణంగా, దళితుల భూములకు దారి సౌకర్యం లేకుండా పోయిందని తెలిపారు. అయితే ప్రస్తుతం దళితులు పెట్టిన వరి పంట కోతకు వచ్చినప్పటికీ దారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణం దళితుల దారి సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహసిల్దార్ నరసింహులను కలిసి వినతి పత్రం అందజేశారు. తహసిల్దార్ స్పందిస్తూ రికార్డులను పరిశీలించి దళితవాడ ప్రజలకు దారి సౌకర్యం కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి చిన్నమండెం మండల అధ్యక్ష, కార్యదర్శులు పండరయ్య, రెడ్డి సుధాకర్ లతో పాటు దళితవాడ గ్రామస్తులు ప్రసాద్, వరదరాజు, రెడ్డి సుధాకర్ శెట్టిపల్లి ఎర్రయ్య, వీరాంజనేయులు, చిన్నప్ప, ఆనంద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు



లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 18 ప్రభాతవార్త

57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మాండల కేంద్రంలోని స్థానిక మనీషా విద్యానికేతన్ పాఠశాలలో గ్రంథాలయ అధికారి ఉదయ్ కుమార్ సోమవారం విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో మొత్తం 40 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి పుస్తక పఠనం అలవాటు చేసుకొని, గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవలన్నారు. మనీషా స్కూల్ కరెస్పాండెంట్ చైతన్య రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయం విద్యార్థులకు వరం లాంటిదని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ చైతన్య రెడ్డి, డైరెక్టర్ షైనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలందరికి ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు మంజూరు చేయాలి

పెనగలూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :

మండలంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ప్రజలను ఆదుకోవాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ అన్నారు. సోమవారం ఆయన సింగారెడ్డిపల్లి గ్రామ సచివాలయం సెక్రటరీకి ఇంటి అప్లికేషన్‌లు అందజేయడం జరిగిందని. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళు లేని నిరుపేదలకు గత వైసిపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఒకటిన్నర సెంటు పట్టణంలో ఒక సెంటు రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి ఇంటి పట్టాలిచ్చిన్నప్పటికి రు 1.80.000 ఇంటి నిర్మాణానికి గత ప్రభుత్వం ప్రకటించడంతో పునాదులకే సరిపోకపోడంతో చాలా మంది ఇంటిని నిర్మించు కోలేకపోయారన్నారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో ముడు సెంట్లు, పట్టణంలో రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇస్తామని హామి ఇచ్చారనీ గుర్తు చేశారు. కుటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుడా ముఖ్యమంత్రి హామి ఇస్తు ఇంటి నిర్మాణానికి రు 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా 5 లక్షలు రుపాయలు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని పేదలకు ఇళ్ళ నిర్మాణానికి సిమెంట్, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టణలల్లో గ్రామీణ ప్రాంతాల్లో నివాసయోగ్యంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి ఇవ్వాలని రోడ్లు విద్యుత్ తాగు నీరు డ్రైనేజ్ వంటి మౌళిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమమంలో ఈరి లక్ష్మీనారాయణ మణిబాబు. మల్లికార్జున. రామకృష్ణ. మల్లికార్జున. గోపాలకృష్ణ పాల్గొన్నారు.



# విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



**గాలివీడు, నవంబర్ 18(ప్రభాతవార్త):**
57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక జడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థినులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్‌కలాం అంశంపై విద్యార్థులు చిత్రీలు గీశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ చిత్రలేఖనం పోటీలకు హాజరయ్యారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు వారోత్సవాల ముగింపు రోజు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గేశ్వర్‌రాజు, లైబ్రేరియన్ రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములు పాదయాత్ర



**ముద్దనూరు, నవంబర్ 18, ప్రభాత వార్త:**
ముద్దనూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి దగ్గర నుంచి కార్తీక సోమవారం సందర్భంగా అయ్యప్ప స్వామి గుడిలో గురు స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, కాలినడకన జమ్మలమడుగు రోడ్డులోని మునయ్య కోనకు బయలుదేరి శివునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మరియు భక్తాదులు పాల్గొన్నారు.

## జడ్పీ మహిళ హైస్కూల్లో డ్రాయింగ్ కాంపిటేషన్



**మైదుకూరు, నవంబర్ 18, ప్రభాతవార్త:**
57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మైదుకూరు శాఖ గ్రంథాలయం నందు 1811 2024వ తేదీ సోమవారం మైదుకూరు హై స్కూల్ మహిళ హై స్కూల్ పిల్లలకు ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఇందులో 45 మంది పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీనివాస రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**రాయచోటి, నవంబరు 18, ప్రభాతవార్త:**
జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని రాయచోటి డైట్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. విజ్ఞానాన్ని పెంచే గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డైట్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి అన్నారు. గ్రంథాలయ అధికారి భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ప్రతి రోజు ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగా 19న విద్యార్థులకు వకృత్వ మరియు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని విద్యార్థులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, అధ్యాపకులు శివ భాస్కర్, రెడ్డప్పరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంతగిరి క్షేత్రంలో ఆకట్టుకున్న కోటి దీపోత్సవం



**బద్వేలు, నవంబర్ 18 (ప్రభాతవార్త) :**
బద్వేలు పట్టణంలో సాయిబాబా గుడి పై భాగా ఉన్న అనంతగిరి క్షేత్రం వద్ద వలెలసిన పార్వతి సమేత ఓంకారేశ్వర స్వామి ఆలయంలో కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. కార్తీకమాసం 3వ సోమవారం పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని భక్తులు ,భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ప్రదోష కాలంలో భక్తులు మనసా వాచ శివనామస్మరణ చేస్తూ ప్రతి ఒక్కరూ బాగుండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయం

**కలికిరి, నవంబరు 18, ప్రభాతవార్త:**
మండలంలోని శివాలయాల్లో మహిళా భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక మాసం కావడంతో అలాగే నోములు పండుగ రావడంతో మహిళలు ఆలయాలకు చేరుకొని శివపార్వతులకు పూజలు నిర్వహించి దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అధిక సంఖ్యలో భక్తులు రావడంతో శివాలయాలు కిటకిటలాడాయి. ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు రామచంద్రయ్యశాస్త్రి, ఆలయ దర్మకర్తలు పుల్లారెడ్డి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# రూ.12కోట్లతో సిటిఎం రోడ్డుపై ఫ్లైఓవర్ నిర్మాణం

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త :**
పట్టణంలో ప్రధానంగా ఉన్న సిటిఎం రోడ్డు శివాలయం నుంచి ఆర్టీసి బస్టాండు మద్యలో ఉన్న బాహుదా కాలువపై రూ.12కోట్లతో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో భాగంగా ఇప్పటికే సిటిఎం రోడ్డులో వృక్షాలు తొలగించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఈ మార్గంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరగా నిధులు మంజూరు చేశారన్నారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్‌ఆర్‌ఈజిఎస్ పథకంలో కూడా నియోజకవర్గంలో రూ.10కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారామే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరికి అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చేపడుతున్న పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి కాగానే గోదావరి, క్రిష్ణా నదుల అనుసంధానంతో రాయలసీమకు తాగు,సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. మదనపల్లెను ఐటి హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా నారా చంద్రబాబునాయుడు మంత్రులకు, ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, ఎస్‌ఎ.మస్తాన్, నవీన్‌చౌదరి, ఎస్‌ఎం.రఫి, నీలకంఠ, షంషీర్, నాగూరువల్లి, గుర్రప్పనాయుడు, కలకడ వేణుగోపాల్, రాటకొండ మధుబాబు, మోడెం సిద్దప్ప, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, జేసిబి మధు, పులిమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పొలతలకు భక్తులతో పోటెత్తిన జనం

**పెండ్లిమర్రి, నవంబరు 18, ప్రభాతవార్త:**
మండలంలోని గంగనపల్లె పంచాయతీలో వెలసిన శ్రీ పొలతల మల్లేశ్వర స్వామి ఆలయం కార్తీక సోమవారం సందర్భంగా భక్తులతో పోటెత్తింది. జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి పొలతలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ సమీపంలోని కోనేర్లలో భక్తులు మునిగి దేవతల ముందు వరపడి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### వైభవంగా కల్యాణోత్సవం

పొలతల క్షేత్రంలో వేద పండితులతో మంగళవాయిద్యాల మధ్య స్వామివార్ల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి తన కుటుంబ సభ్యులతో హాజరై పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి పట్టువస్త్రాలు సమర్పించి కల్యాణంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో కృష్ణనాయక్, టీడీపీ నాయకుడు రాజారెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బండలాగుడు పోటీలు నిర్వహించి గెలుపొందిన ఎద్దుల యజమానులకు బహుమతులు ప్రదానం చేశారు. స్వామివార్లను డప్పు వాయిద్యాల మధ్య వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది భక్తులకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.



## మల్లయ్యకొండ వేలాది మంది భక్తులతో కిటకిట



**తంబళ్లపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త:**
కార్తీక పౌర్ణమి చివరి సోమవారం కావడంతో మల్లయ్య కొండ వేలాది మంది భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే భక్తులు మల్లయ్యకొండ చేరుకొని మహాశివుని ఆలయ ప్రాంగణంలో గౌరీమాతకు మహిళా భక్తులు ఉపవాస దీక్షతో కార్తీక నోములు నోచుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు, కర్పూర హారతులు, కేదారేశ్వర స్వామి నోములు సమర్పించి తమ మాంగళ్యంతో పాటు కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మొక్కులు మొక్కుకున్నారు. ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండకిట్టలు భక్తులకు దర్శన ఏర్పాట్లు తాగు నీరు, భోజన సదుపాయం ఏర్పాట్లలో సఫలీకృతమయ్యారు. ఎన్నడూ లేని విధంగా మల్లయ్య కొండకు పెద్దఎత్తున సుదూర ప్రాంతాల నుంచి భక్తులు హాజరవ్వడం విశేషమన్నారు.

## బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం





**గోపవరం, నవంబర్ 18 (ప్రభాతవార్త) :**
బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో బద్వేలులోని సాయినగర్‌లో కన్నుల పండువగా కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్తీకమాసం మూడవ సోమవారం పురస్కరించుకుని కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. పార్వతి సమేత ఓంకారేశ్వర స్వామి దేవాలయం అంతా శివ నామస్మరణతో మార్మోగింది. భక్తులు సాయంకాలం 6 గంటలనుంచి 8.30 గంటల వరకు దీపాలు వెలిగించారు. అనంతరం108 మంద భక్తులచే శివ పార్వతుల గుడి ఉత్సవం నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అల్పాహార ప్రసాదాన్ని అందించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్త సర్క్యులేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా పాల్గొని దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు.

## మెన్స్ బ్యూటీ పార్లర్ ప్రారంభించిన...

**పెనగలూరు, నవంబర్ 18, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేయబడిన ఫర్ఫెక్ట్ కట్టర్ మెన్స్ బ్యూటీ పార్లర్ ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి శ్రీ కస్తూరి విశ్వనాథ్ నాయుడు సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని షాప్ ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమ సొంత కాళ్లపై తాము నిలబడి సొంత వ్యాపారాలు చేసుకోవడం అభినందనీయం అన్నారు. యువతను అనేక రకాలుగా ప్రోత్సహించి వారి బాగోగులు చూసే వాళ్లలో తాము ఎప్పుడూ ముందు ఉంటామని తెలిపారు. యువత ఏ ప్రాజెక్టు చేసిన తామ సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. టిడిపి గెలుపొందిన తర్వాత ఇంత భారీ ఎత్తున హాజరను కావడం ఇదే ప్రథమం ఇందులో టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరు అవడం జరిగినది వీరి ఆధ్వర్యంలో షేక్ షామీర్ భాష రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కోలా మురళీకృష్ణ నియోజకవర్గ వాణిజ్యవిధాగా కార్యదర్శి తాటి బోయిన ధనయ్య రైల్వే కోడూరు నియోజకవర్గ కారునిరోహణ కార్యదర్శి సింగనమల యానాదయ్య డాక్టర్ రామకృష్ణ కత్తి సుబ్బరాయుడు జిలకర సుబ్బయ్య ముక్కారపు శంకర్ నాయుడు మల్లయ్య పిచ్చయ్య హబీబ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా కార్తీక మూడవ సోమవారం వేడుకలు

**పుల్లంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త:**
పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీ పర్వత వర్దని శాంతి లింగేశ్వర స్వామి దేవస్థానంలో మూడవ కార్తీక సోమవారం భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం4 గంటల నుండే భక్తులు బారులు తీరి దీపాలు వెలిగిస్తూ మహిళలు స్వామి వారి దర్శనం ప్రారంభించారు. ఈ దర్శన కార్యక్రమాలు పూజారులు నిర్వహించారు. ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలతో ఓం నమ: శివాయ, శివనామ స్మరణతో దేవస్థానం ప్రాంగణం మారో మ్రిగిపోయిం ది. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ కార్యనిర్వాహకులు దేవరకొండ ఆధ్వ ర్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ప్ర త్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మ్రొక్కుబడులున్న భక్తులు రకరకాలుగా ప్రసాదాలు తయారుచేసి స్వామివారికి కైంకర్యం చేసిన పిమ్మట భక్తులకు పం చిపెట్టారు.



## శివాలయాల్లో ప్రత్యేక పూజలు



**దువ్వూరు, నవంబర్ 18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వివిధ శివాలయాల్లో 3వ కార్తీక సోమవారం సంధభ్బంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు, పూజలు నిర్వహించారు. దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలిసి ఉన్న శ్రీ భీమ లింగేశ్వర ఆలయం నందు శివలింగాన్ని అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చన తదితర పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అలాగే శివాలయం ఆవరణంలో మహిళా బృందంచే కోలాట సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. చింతకుంటలోని శివాలయంలో కూడ పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానాలు ఏర్పాటుచేశారు. 3వ సోమవారం సంధభ్బంగా ఎక్కువ సంఖ్యలో భక్తుల పాల్గొన్నారు.

## రాజంపేటలో ఉజ్జయిని మహంకాళేశ్వరునిగా దర్శణం

**రాజంపేట అర్బన్, వనంబర్ 18, ప్రభాతవార్త:**
కార్తీక మాసంలో శివకేశవ భక్తులు అత్యంత పవిత్రంగా భావించే మూడవ కార్తీక సోమవారం వేడుకలు ఘణంగా జరిగాయి. రాజంపేట పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు గిరిధర్, రాము స్వాములు ఉజ్జయిని మహంకాలేశ్వరునిగా స్వామిని అలంకరించారు. భక్తులు పెద్దఎత్తున మహంకాలేశ్వరున్ని దర్శించుకున్నారు. మహిళలు కార్తీక దీపాలను సాయంత్రం నుంచి తరలివచ్చి వెలిగించారు.



ప్రముఖ పుణ్యక్షేత్రం అత్తిరాలలో గిరి ప్రదక్షిణలో భక్తులు భారీగా పాల్గొన్నారు. అనంతరం బాహుదా నది ఒడ్డున ఘనంగా ఓం నమశ్శివాయ అంటూ భక్తులు గంగా హారతిలో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఇసుకపల్లె రోడ్డులోని సిద్ధుల పల్లె గుట్టపై శివపార్వతుల కళ్యాణం ఘణంగా జరిగింది. పెద్దఎత్తున భక్తులు ఆది దంపతుల కళ్యాణోత్సవానికి తరలివచ్చారు. మరోవైపు గుండ్లూరు అగస్త్యేశ్వర ఆలయంలో మూడవ కార్తీక సోమవార వేడుకల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. చెయ్యేరు నదిలో కార్తీక స్నానాలు ఆచరించారు. మందపల్లెలో పాలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి.

## వైభవంగా గౌరమ్మకు విశేష పూజలు

**బద్వేలు అర్బన్, నవంబర్ 18(ప్రభాతవార్త):**
కార్తీకమాసం పురస్కరించుకుని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతిలలిత, స్టేట్ ఉపాధ్యక్షులు కొండపల్లి దేవి, సెక్రటరీ తమ్మిశెట్టి ధనలక్ష్మి, ట్రెజరర్ వందవాసి ధనమ్మతోపాటు పలువురు మహిళల ఆధ్వర్యంలో సోమవారం వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో గౌరమ్మకు వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తి, శ్రద్దలతో పూజలు నిర్వహించి ఇక సెలవమ్మా గౌరమ్మ అంటూ ప్రత్యేక వాహనంలో గౌరమ్మను తీసుకెళ్లి సగిలేరు వాగులో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు అనంతరం స్పటికలింగం శివాలయంలో స్వామివారిని దర్శించుకుని శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి సిద్దవటం రోడ్డులోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష దీపోత్సవాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పబ్బతి శ్రీదేవి, కళ్యాణి, కందుకూరి సుబ్బరత్నమ్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## బెయిల్ ఆర్డరు అమలుపై జాప్యం కూడదు

(అర్హత ఉన్నపుడు అమలులో ఆలస్యం వద్దు)

(ఆర్టికల్ 21 క్రింద అది హక్కుల ఉల్లంఘనే- సుప్రీం కోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, నవంబరు 18 ప్రభాతవార్త :**
నిందితుడు బెయిలుకు అర్హుడని సంబంధిత కోర్టు నిర్ధారణకు వచ్చినపుడు బెయిల్ ఆర్డరును అమలుచేసే విషయములో జాప్యం ఎట్టి పరిస్థితులలో కూడదని, అలా జాప్యం జరగడం భారత రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రతిపాదిస్తున్న హక్కుల ఉల్లంఘన అవుతుందని సుప్రీం కోర్టు ఓ తీర్పులో స్పష్టం చేస్తూ ఈ మేరకు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ అగస్టీన్ జార్జి మ్యాసిహ్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం ఇటీవలే ఈ మేరకు తీర్పును వెలువరించింది. ఓ కేసులో నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ బెయిల్ ఉత్తర్వులు 6 నెలల తరువాత అమలులో వస్తుందంటూ పాట్నా హైకోర్టు విధించిన షరతును సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఇలాంటి షరతు విధించడానికి కారణం ఏమిటో హైకోర్టు తన ఉత్తర్వులలో ప్రస్తావించలేదని కూడా ధర్మాసనం పేర్కొనింది. పాట్నా హైకోర్టు తీర్పును పాక్షికంగా అనుమతించింది. ఈ రోజు నుండి 6 నెలల తరువాత బెయిల్ అమలులోకి వస్తుందన్న పాట్నా హైకోర్టు తీర్పులోని పదాలను తొలగిస్తూ మధ్యంతర ఉత్తర్వుల మేరకు అప్పీలుదారు ఇప్పటికే బెయిల్‌పై విడుదలైన విషయాన్ని సుప్రీం కోర్టు ప్రస్తావిస్తూ ఈ కేసు విచారణ ముగిసే వరకూ ఈ మధ్యంతర బెయిల్ కొనసాగుతుందని పేర్కొనింది. వివరాలలోకి వెళితే... భారత శిక్షాస్మృతిలోని సెక్షన్-147, 148, 149, 341, 323, 324, 326, 307, 302 ప్రకారం నిందితునిపై కేసు నమోదైంది. ఇతనితో పాటు మరి కొంత మంది ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. అయితే పాట్నా హైకోర్టు ఇప్పటికే మొదటి నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. అయితే జారీ అయిన 6 నెలల తరువాత నుండి బెయిలు ఆర్డరు అమలులోకి వస్తుందని బెయిల్ బాండు, రెండు షూరిటీలు సమర్పించాలని పాట్నా హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొనింది. అలాగే పలు షరతులు కూడా విధించింది. క్రమం తప్పకుండా కోర్టు ముందు హాజరుకావాలని, పోలీస్ స్టేషన్‌లో నెలవారీ హాజరు వేయించుకోవాలని, సాక్ష్యాల తారుమారుకు పాల్పడరాదని కూడా షరతులు విధించింది. పాట్నా హైకోర్టు తీర్పుపై నిందితుడు సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకోగా బెయిల్ జారీ అయిన 6 నెలల తరువాత బెయిల్ ఉత్తర్వు అమలు వస్తుందంటూ పాట్నా హైకోర్టు విధించిన షరతును కొట్టివేస్తూ సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. (జితేంద్ర పాస్వాన్ సత్యమిత్ర ఎదిరి స్టేట్ ఆఫ్ బీహార్ సిఆర్‌ఎల్‌ఎ నెం.3648/2024 డెయిరీ నెం.27639/2024)

## బాల్యవివాహాలను అరికట్టడం అందరిబాధ్యత



**పెద్దమండ్యం నవంబర్ 18 ప్రభాతవార్త**
బాల్యవివాహాలను. అరికట్టడం, బాలికలకు పోషకాహారం అందించడం వారి సంరక్షణ తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సిపివో షకీనా అన్నారు. సోమవారం మోడలస్కూల్, కళాశాల విద్యార్థులకు బాల్యవివాహాలవల్ల మహిళలకు ఆరోగ్యసమస్యలు, రక్తహీనత, రుతుశ్రావాలు సమస్యలకు గురికావడం జరుగుతు ఒదన్నారు. యుక్తవయసు పిల్లలను పనులకు, కూలీలకు పంపరాదన్నారు. మహిళలపై నేడుజరుగుతున్న అఘాయిత్యాలను మనిం ప్రతిరోజూ వింటూ చూస్తున్నామని ప్రేమ వివాహాలు, నమ్మించిపోసవడం జరగుతన్నాయని వాటిని గుర్తించి మహిళలు మెలగాలన్నారు. ఏం జరిగినా నష్టం మనకేనని వాటికి దూరంగా ఉండలన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని వారు ఏం చేస్తున్నారు. పాఠశాల నుండి సమయానికి వస్తున్నారా, ఆలస్యంకు కారణాలను గుర్తించి వారిప్రవర్తనపై ఆరా తీయ్యాలన్నారు. చిన్నపిల్లలకు, బాలింతలకు గర్భవతులకు, పౌష్టికాహారం అందే విదంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, కళావతి, నాగలక్ష్మి, మహిళా పోలీస్ సుప్రజ విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సహకారంతోనే పిల్లల భవిష్యత్తు



**లక్కిరెడ్డిపల్లి: నవంబర్ 18 ప్రభాతవార్త**
తల్లిదండ్రులు పిల్లల పట్ల మంచి సత్ప్రవర్తన కలిగి ఉన్నప్పుడే పిల్లల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 25 విద్యాసంస్థలానికి 10వ తరగతి పాఠ్యాంశాలు పూర్తి చేశామని పిల్లలను ఇంటివద్ద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాగా చదివించాలన్నారు మార్చిలో జరగబోవు పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యత తీసుకోవాలన్నారు. గతంలో 10 వ తరగతి ఇంటర్మీడియట్‌లో మంచి ఫలితాలు సాధించామని ఈ ఏడాది కూడా మార్చిలో పదిలో మంచి ఫలితాలు సాధించి ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావాలని దీనికి తల్లిదండ్రులు పూర్తిగా బాధ్యత తీసుకొని పిల్లలను బాగా చదివించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యనమల మని విశ్వనాథ్ బైపిసి వైఎస్ ప్రిన్సిపాల్ రాజ్కుమార్ సుజాతమ్మ శ్రీకాళ సుజాతమ్మ. సుమియ విజయ కుమారి, శ్రీనివాసులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభం

**వీరబల్లి, నవంబర్ 18 , ప్రభాతవార్త:**



మండలంలో పెద్దివీడు గ్రామపంచాయతీలో కొత్తపల్లిలో ఇటీవల నూతనంగా నిర్మించిన సీతారాముల గుడిలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలను సోమవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగంగా ఉదయము నుండి గోపూజ గణపతి పూజ రక్షబంధన్ విగ్రహాలకు అభిషేకాలు వేద పారాయణం మంగళహారతి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీ కార్యనిర్వహణ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేద పండితుల ద్వారా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అదేవిధంగా భక్తులకు ప్రజలకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి. ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి గ్రామ పెద్దలు కార్యనిర్వహకులు పాల్గొన్నారు.

## సృజనాత్మకథను వెలికితీసేందుకే చిత్రలేఖ పోటీలు

**అట్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :**



అట్లూరు శాఖా గ్రంథాలయం నందు సోమవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం, వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు నిర్వహించడమైనది. చిత్రలేఖనం పోటీలు మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులు 36 మంది పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో 6 ,7, 8 తరగతుల విద్యార్థులు 56 మంది పాల్గొన్నారు. వకృత్వ పోటీలలో 9 ,10 తరగతుల విద్యార్థులు 9 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు అశ్వద్ధా రెడ్డి, శ్రీదేవి, తెలుగు పండిట్ గౌరీ శంకర్, విద్యాసాగర్, శ్రీవిద్య ఉపాధ్యాయులు మస్తాన్, బ్రహ్మానంద రెడ్డి, నాగేంద్ర తదితరులుపాల్గొన్నారు. ఈ పోటీలలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, కస్తూర్బా స్కూల్ మరియు శ్రీ విద్యా హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.